

మాట్లాడుతున్న ఎంపీ నామా నాగేశ్వరరావు



మాట్లాడుతున్న మెచ్చా నాగేశ్వరరావు

# అభివృద్ధికే ఓటు

## బీఆర్ఎస్ అన్నపురెడ్డిపల్లి మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో

### ఎంపీ నామా

అన్నపురెడ్డిపల్లి, నవంబర్ 5: ''సీఎం కేసీఆర్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, చేసిన అభివృద్ధికి ప్రజలు జేజేలు పలుకుతున్నారు. వారు ఈ ఎన్నికల్లో 'సంక్షేమా'నికే మద్దతునిస్తారు, 'అభివృద్ధి'కే ఓటేస్తారు'' అని ఎంపీ నామా నాగేశ్వరరావు అన్నారు. అన్నపురెడ్డిపల్లిలో ఆదివారం బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు, పార్టీ నియోజకర్గ ఇన్‌చార్జ్ ఉప్పల వెంకటరమణతో కలిసి పాల్గొన్నారు. నామా మాట్లాడుతూ... సంక్షేమ పథకాలు, అభివృద్ధే బీఆర్ఎస్‌ను గెలిపిస్తాయన్నారు. కాంగ్రెస్‌కు ఓటు వేసి కష్టాలు తెచ్చుకోవద్దని, ఆ పార్టీ అసత్య ప్రచారాన్ని నమ్మవద్దని, రాష్ర్టాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తున్న సీఎం కేసీఆర్‌కు అండగా నిలవాలని ఈ సమావేశం వేదికగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. బీఆర్ఎస్ అభ్యర్థి మెచ్చా నాగేశ్వరరావు గెలుపునకు నాయకులు, కార్యకర్తలు సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.

### అభ్యర్థి మెచ్చా

బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అశ్వారావుపేట నియోజకవర్గం అభివృద్ధి సాధించిందని ఎమ్మెల్యే, అభ్యర్థి మెచ్చా నాగేశ్వరరావు అన్నారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. అభివృద్ధికి పట్టం కట్టాలని, తనను గెలిపించాలని సమావేశం వేదికగా ప్రజలను అభ్యర్థించారు. సీఎం కేసీఆర్‌తోనే మొత్తం రాష్ట్ర, మన నియోజకవర్గ అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. సీఎం కేసీఆర్ పాలనలో ఇంటింటికీ అనేక సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. పోడు భూములకు పట్టాలు ఇచ్చిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని అన్నారు. ఆయన ప్రభుత్వ హయాంలో వ్యవసాయం లాభసాటిగా మారిందని చెప్పారు. రైతును రారాజుగా చేయడమే సీఎం కేసీఆర్ ధ్యేయమని అన్నారు. సీఎం కేసీఆర్‌కు మరోసారి పట్టం కట్టాలని విజ్ఞప్తి చేశారు. ఈ నెల 13న దమ్మపేటలో జరిగే సీఎం కేసీఆర్ సభను పార్టీ శ్రేణులు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

### ఇన్‌చార్జ్ ఉప్పల

నియోజవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావును గెలిపించాలని సమావేశ వేదికగా ప్రజలకు పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఉప్పల వెంకటరమణ విజ్ఞప్తి చేశారు. సీఎం కేసీఆర్ చేసిన అభివృద్ధి, సంక్షేమమే బీఆర్ఎస్ గెలుపునకు బాటలు వేస్తాయన్నారు. సమావేశంలో పార్టీ నాయకులు-ప్రజాప్రతినిధులు బోయినపల్లి సుధాకర్‌రావు, రామ జోగేశ్వరరావు, సున్నం లలిత, భారత లాలమ్మ, పైడి వెంకటేశ్వరరావు, మామిళ్లపల్లి రామారావు, కృష్ణారెడ్డి, సున్నం చిరంజీవి, తిరుపతయ్య, రాములు, కొత్తూరి వెంకటేశ్వరరావు, జంగాల ఉమ, మామిళ్లపల్లి లక్ష్మణరావు, జంగాల శ్రీనివాసరావు, నర్సారెడ్డి, మాధవరెడ్డి, చల్లా రాంబాబు, వీరబోయిన వెంకటేశ్వర్లు, రామకృష్ణ, చిరంజీవి, వరప్రసాద్, ప్రకాశరావు, హమీద్, సత్యం, నరసింహ, రంగ, పుల్లారావు, వెంకటేశ్వరరావు, సత్యంబాబు, చెన్నారెడ్డి, అప్పారావు, వెంకన్న పాల్గొన్నారు.



పార్టీ బూత్ కమిటీ బాధ్యులతో మండల నాయకులు

## గెలుపు బాధ్యత.. బూత్ కమిటీలదే

చంద్రుగొండ, నవంబర్ 5: అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపు బాధ్యత బూత్ కమిటీలదేనని ఆ పార్టీ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు దార వెంకటేశ్వరరావు, సంగొండి రాఘవులు అన్నారు. మండలంలోని దామరచర్ల గ్రామంలో ఆదివారం పార్టీ గ్రామ స్థాయి విస్తృత సమావేశంలో బూత్ కమిటీలను ఏర్పాటు చేసి, బాధ్యతలను అప్పగించారు. వారు మాట్లాడుతూ.. పార్టీ అభ్యర్థి మెచ్చా నాగేశ్వరరావును అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు కొణకండ్ల వెంకటరెడ్డి, సయ్యద్ రసూల్, నరుకుళ్ల సత్యనారాయణ, ఇర్పా లక్ష్మీపతి, బానోత్ రనియా, నల్లమోతు వెంకటనారాయణ, భూపతి రమేష్, మేడా మోహన్‌రావు, సూర వెంకటేశ్వరరావు, వంకాయలపాటి బాబురావు తదితరులు పాల్గొన్నారు.

## తగ్గిన పామాయిల్ గెలల ధర

అశ్వారావుపేట, నవంబర్ 5: పామాయిల్ గెలల ధర స్వల్పంగా తగ్గింది. సెప్టెంబర్ నెల టన్ను గెలల ధర రూ.12,231 ఉంది. అది అక్టోబర్ నెలకు రూ.35 తగ్గి రూ.12,196కు చేరింది. అక్టోబర్‌లో ఫ్యాక్టరీలకు తరలించే గెలలకు మాత్రమే ఈ ధర వర్తిస్తుందని ఆయిల్‌ఫెడ్ డివిజనల్ ఆఫీసర్ ఆకుల బాలకృష్ణ తెలిపారు.

## ఆరు సెల్‌ఫోన్లు చోరీ

జూలూరుపాడు, నవంబర్ 5 : అయ్యప్పమాలధారులు నిద్రిస్తున్న సమయంలో వారి వద్ద ఉన్న సుమారు రూ.లక్ష విలువైన ఆరు సెల్‌ఫోన్లు చోరీకి గురైన ఘటన మండలంలోని పడమటనర్సాపురంలో శనివారం అర్ధరాత్రి చోటుచేసుకున్నది. బాధితులు తెలిపిన వివరాలు.. గ్రామంలోని రామాలయంలో అయ్యప్పమాలధారులు పూజ పూర్తి చేసుకొని నిద్రిస్తున్న సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు సెల్‌ఫోన్లను అపహరించుకెళ్లారు. బాధితుల ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేశారు.

## మద్యం సీసాలు స్వాధీనం

దమ్మపేట, నవంబర్ 5: దమ్మపేట నుంచి కారులో బెల్ట్ షాపులకు తరలిస్తున్న 192 మద్యం సీసాలను స్పెషల్ ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారులు ఆదివారం స్వాధీనపర్చుకుని సీజ్ చేశారు. కారును పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

## బెల్ట్ షాపుల నిర్వాహకులపై కేసు

ములకలపల్లి, నవంబర్ 5: ఎక్సైజ్ పోలీసులు ఆదివారం మండలవ్యాప్తంగా బెల్ట్ షాపులను తనిఖీ చేశారు. నాలుగు షాపుల నుంచి రూ.30వేల విలువైన మద్యం బాటిళ్లను స్వాధీనపర్చుకుని సీజ్ చేశారు. ఆ షాపుల నిర్వాహకులపై కేసులు నమోదు చేసినట్లు ఎక్సైజ్ సీఐ గురునాథ్ రాథోడ్ తెలిపారు.

## మదన్‌లాల్ గెలుపునకు ప్రచారం



కాకర్లలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

జూలూరుపాడు, నవంబర్ 5 : వైరా ఎమ్మెల్యే నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి బానోత్ మదన్‌లాల్‌ను గెలిపించాలని కోరుతూ మండలంలోని కాకర్ల గ్రామంలో బీఆర్ఎస్ శ్రేణులు ఆదివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షుడు చావా వెంకటరామారావు, నాయకులు పుల్లయ్య, నరేశ్, సుందరయ్య, దేవయ్య, సీతయ్య, కాంతయ్య, రాము, నాగేశ్వరరావు, రమేశ్ పాల్గొన్నారు.

## ఆలయాల్లో భక్తుల పూజలు



చిలకలగండి ముత్యాలమ్మ ఆలయం వద్ద భక్తులు

అశ్వారావుపేట రూరల్, నవంబర్ 5: మండలంలోని వినాయకపురం చిలకలగండి ముత్యాలమ్మ, నారాయణపురం కట్ట మైసమ్మ, దట్టమైన అటవీ ప్రాంతంలోని గుబ్బల మంగమ్మ ఆలయాల్లో భక్తులు ఆదివారం ప్రత్యేక పూజలు చేశారు, మొక్కులు తీర్చుకున్నారు. ఆలయాల పరిసరాల్లో వంటలు చేసుకుని భుజించారు.

## పెద్దమ్మ తల్లిని దర్శించుకున్న భక్తులు



పూజలు చేస్తున్న భక్తులు

పాల్వంచ, నవంబర్ 5 : మండలంలోని పెద్దమ్మతల్లి ఆలయంలో అమ్మవారిని భక్తులు ఆదివారం అధికసంఖ్యలో దర్శించుకున్నారు. జిల్లా నలుమూలల నుంచేకాక ఇతర జిల్లాల నుంచి సైతం భక్తులు తరలివచ్చి పూజలు నిర్వహించి, బోనాలు సమర్పించారు. తలనీలాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. పూజల్లో పాల్గొన్న భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఆలయ అభివృద్ధి కోసం పాల్వంచకు చెందిన కొల్లు ప్రభాకర్‌రెడ్డి- గోవిందమ్మ దంపతులు రూ.10,011 విరాళం అందించారు.

## 'సత్యసాయి' ఆధ్వర్యంలో వైద్య శిబిరం



వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్ కనకం తనూజ

చంద్రుగొండ, నవంబర్ 5: పుట్టపర్తి సత్యసాయి సేవాసమితి ఆధ్వర్యంలో మండలంలోని సీతాయిగూడెం గ్రామంలో ఆదివారం వైద్య శిబిరం ఏర్పాటైంది. డాక్టర్ నాగరాజు, డాక్టర్ కనకం తనూజ, డాక్టర్ ప్రియాంక, డాక్టర్ సీతారాం ప్రసాద్ వైద్య సేవలందించారు. గర్భిణులకు నిర్వాహకులు శ్రీమంతాలు చేశారు. పేదలకు దుస్తులు, నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. సర్పంచ్ కీసరి శాంతమ్మ, గ్రామ పెద్ద భద్రయ్య, సమితి జిల్లా బాధ్యులు రామచంద్రారెడ్డి, వి.మనోహర్‌బాబు, ప్రకాశ్, కుక్కడపు రామారావు పాల్గొన్నారు.

## 'మున్నూరుకాపు కార్పొరేషన్‌కు కృషి'



మాట్లాడుతున్న కొండా దేవయ్య

చంద్రుగొండ, నవంబర్ 5: మున్నూరుకాపు కార్పొరేషన్ ఏర్పాటుకు కృషి చేస్తామని మున్నూరుకాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొండా దేవయ్య అన్నారు. చంద్రుగొండలో ఆదివారం సంఘం సమావేశంలో మాట్లాడుతూ.. ఏజెన్సీ ప్రాంతంలోని మున్నూరుకాపుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తానని అన్నారు. మున్నూరుకాపులకు కుల ధ్రువీకరణ పత్రాలు ఇవ్వడంలో రెవెన్యూ అధికారులు ఇబ్బందులు పెడుతుండడాన్ని సంబంధిత ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఆయనను నాయకులు సన్మానించారు. మహేందర్, వల్లాల ప్రసాద్, ఆదిమల్ల కొటేశ్వరరావు, బాపట్ల మురళి, యుఎస్ ప్రకాశరావు, లంకా నరసింహారావు, వాసాల వెంకటేశ్వర్లు, శెట్టిపల్లి క్రిష్ణయ్య, భూపతి రమేష్, ఒంద్రుమెట్ల కొటేశ్వరరావు, సుంకర రామారావు, రామారావు, రాములు, చల్లా మల్లయ్య, ఉసికాయల దయాకర్‌రావు పాల్గొన్నారు.